జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 7 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

## సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడు

### కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:**

సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ, వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఐ.ఏఎస్. డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాంకరణ చేసి ఘనమైన నివాళి అర్పించినారు. కలెక్టర్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యంగా నిర్మాత, సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని, అయన ఆలోచన భావనలు, సిద్ధాంతాలు అందరు కలిసి ముందుకు తీసుకెల్లాల్సిన బాధ్యత మనందరిమీద ఉన్నదని తెలియజేసినారు. జిల్లా అధికార యంత్రాగం రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన అవకాశాలను అందించడములో కృషి చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బి. ఎస్. లత గారు, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి శ్రీ కె. రాజ్ కుమార్ గారు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ హన్మంతరావు గారు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# హోంగార్డుల సేవలు ప్రశంసనీయం

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 06, ప్రజాజ్యోతి,**

శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 78వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని (రైజింగ్ డే) ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరేబి హాజరయ్యారు, ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ హోంగార్డ్ ల సేవలను గుర్తు చేసుకునేందుకు గాను ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా డిసెంబర్ 6వ తేదీన హోం గార్డ్స్ రైసింగ్ డే ని జరుపుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖలోని అన్నీ విభాగాల్లో హోంగార్డులు సేవలు అందిస్తున్నారన్నారు. కరీంనగర్ కమీషనరేట్ లో ముఖ్యంగా బ్లూ కోల్ట్స్, ట్రాఫిక్, శాంతి భద్రతల విధులు, నైట్ పెట్రోలింగ్ లతో పాటు కమీషనరేట్ లో దాదాపు హోం గార్డులు పనిచేయని విభాగం లేదన్నారు. గడిచిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో వారికీ కేటాయించబడిన విధులు చాలా అద్భుతంగా నిర్వహించారని గుర్తుచేశారు. యూనిఫామ్ ధరించాక అందరం సమానమని, క్షేత్ర స్థాయిలో హోం గార్డ్ లే ఎక్కువ ప్రజలకు అందుబాటులో ఉంటారని కావున క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా వారికి కేటాయించబడిన విధుల్లో ప్రతిభ కనబరచిన 15 మంది హోంగార్డులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్స్పెక్టర్లు మోడెం సురేష్ (హోం గార్డ్స్), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), ఇతర అధికారులు, హోంగార్డులు సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రథోత్సవం

## –పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల, డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేసి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయంలోని మూలవిరాట్టును దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు నారాయణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మ్యాకల మల్లేశం, వినోద్ రెడ్డి, గోల్కొండ రాజు పాల్గొన్నారు.

## మెకానికల్ ఎప్పటికీ ప్రాధాన్యత కలిగిన సబ్జెక్ట్

### –రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్




**రామగిరి, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):**

మెకానికల్ లేనిదే మిగితా బ్రాంచ్లు లేవని, మెకానికల్ ఎప్పటికి ప్రపంచంలో ఎవెర్ గ్రీన్ సబ్జెక్టు అని రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ మెకానికల్ విభాగ అధిపతి, డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అర్థోబోటిక్స్ రోబోటిక్స్పై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి వర్క్షాప్ శుక్రవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి అధ్యక్షతేన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిధిగా రమేష్ ఠాకూర్ హాజలై మెకానికల్ విద్యార్థులకు ఉత్తేజితంగా ప్రసంగించారు. ఇంజనీరింగ్లో మెకానికల్ ప్రస్తుత కాలంలో ప్రాధాన్యత తగ్గినా విద్యార్థులు భయపడాల్సింది ఏమి లేదన్నారు. మెకానికల్ ఎప్పటికీ ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టు అనీ తెలిపారు. సివిల్, ఎలక్ట్రికల్, మైనింగ్ లాంటి బ్రాంచ్లన్ని మెకానికల్ పై ఆధారపడినవే అన్నారు. మెకానికల్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. మంథని జెఎన్టియుకు ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి ఆర్ఎఫ్సిఎల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్షాప్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్నోవియన్స్ టెక్నాలజీస్ ట్రెయినర్స్ సతీష్ పడినాల్, శేఖర్లాల్, ఫ్యాకల్టీ సలహాదారు పి.స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి.లోకేష్, బి.శ్రీనాథ్, వై.లావణ్య, ఎం.సంగీత వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే డాటా ఎంట్రీ తప్పులు లేకుండా ఎంట్రీ చెయ్యాలి

### – జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మల్లాపూర్, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:**

సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీ తప్పులు లేకుండా ఎంట్రీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం రోజున మండల ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రీయ చేయాలని ఆదేశించారు. అలాగే వార్డులో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరిచేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్, ఎంపీడీవో జగదీష్, ఎమ్మార్వో వీర్ సింగ్, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పకడ్బందీ నిర్మాణంతోనే సమాన హక్కులు

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 06 ప్రజా జ్యోతి:*



భారత రాజ్యాంగ నిర్మాణంతోనే దేశంలో సమాన హక్కులు కలిగి ఉన్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ వాస్తవంగా భారతదేశం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొంది కీర్తి ప్రతిష్టలు నిర్వహింప చేయబడుతున్నాం అంటే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మార్గదర్శంభారతదేశం మన దాయ దేశాలతో పోల్చి చూస్తే ఈనాటికి కూడా ఒక ప్రజాస్వామ్యత దేశంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ దేశం పుర అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ల కలుగుతుందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కలిగింది అంటే అంబేద్కర్ చొరవతనాడు అంబేద్కర్ దూర దృష్టితోని రాజ్యాంగంలో ఆర్టికల్ 4 అనుగుణంగా నూతన రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్రాలకుప్రమేయంలేకుండాకేవలం కేంద్ర ప్రభుత్వాల పరిధిలో నిర్ణయం తీసుకోబడే విధంగా నూతన రాష్ట్రాల ఏర్పాటు కానీ సరిహద్దు మార్పు గాని జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేర్చడం రాష్ట్ర ఏర్పాటు కల సహకారం కాగలిగిందితెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తుంది మనం సాధించవలసిన ప్రగతి ఇంకా ఎంతో మిగిలి ఉందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విద్యార్థులు నిరుద్యోగ యువత పద్మ త్యాగాలు బలి దానాల తోని కేంద్ర ప్రభుత్వాన్ని స్పందింప చేయడం జరిగిందిఅటువంటి విద్యార్థులు నిరుద్యోగ యువత కల సహకారం కావాలి అంటే విద్యార్థులకు మెరుగైన విద్య విధానం అమలు చేయబడడంతో పాటుగా యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు ప్రధానం అటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పనలో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నప్పటికీ ఇంకా కూడా చేయవలసినటువంటి నియామకాలు కానీ విద్య విధానం గాని నా సార్ అందరికి సమానం అయినటువంటి విద్య అవకాశాలు ఏర్పాటు కల్పింప చేయబడాలి ఉద్యోగ అవకాశంఅనేది ఉపాధిఅవకాశం ఉపాధి అవకాశం ప్రధానం సామాజిక నిర్మాణం మనకు ప్రధానమైన లక్ష్యం సామాజిక నిర్మాణం దిశగా లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో చేయబడుతున్న జాతీయ రాజకీయ కుల గణన అనేది గమణిస్తున్నాం రాజకీయ కుల గణన అనేది కేవలం సర్వేలకే పరిమితం కాకుండా ఎవరి హక్కులు వారికి లభింపచేయబడే ముఖ్య సమాజంలో నిరుపేదలు దళితులు ప్రధానంగా తదుపరి S T లు బలహీన వర్గాలు వారందరికీ జనాభా ప్రాతిపదికన హక్కులు రాజకీయ అంశం ప్రదానం రాజకీయ అంశం ప్రధానంగా వారికి హక్కులు వారికి కల్పింప చేయడం తో పాటుగా వారికి కావలసిన విద్య ఉద్యోగాల కల్పనలో కూడా నిధుల వెచ్చింపు కూడా ప్రదానం ఏ తెలంగాణ రాష్ట్రం లో రాజకీయ కుల గణన చేపట్టబడడం జరుగుతుందో దేశానికి ఆదర్శంగా నిలబడే విదంగా చేపట్టే అటువంటి జన గణన ఈ జన గణన లో కుల గణన కూడా చోటు చేసుకోవాలి కేవలం జనాభా లెక్కలకే పరిమితి కాకుండా జనాభా గణన లో కుల గణన కూడా చర్చ కలిగితే సమాజంలోని ఏ వర్గం ఏ మేరకు అభివృద్ధి జరగడం జరిగింది ఇంకా ఏ మేరకు ముందుకు పోవాల్సి ఉందో ఆవశ్యకత ఉంది అనేది తెలియజేస్తుంది ఆ విధమైనటు వంటి చర్యలు చేపడ్డ కలిగినప్పుడు మాత్రమే మనం అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అర్పించేవాళ్లం అవుతాం ఇది ఒక రాజకీయ అంశం కాకుండా సామాజిక బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా అందరం కూడా అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయ అంశం కానీ సామాజిక అంశం కానీ రాజ్యాంగ విలువలను కాపాడ కల గాలి

# టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శు ల ఏకగ్రీవ ఎన్నిక




*జగిత్యాల టౌన్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి:*

టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా మిర్యాల నాగేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మారం జగదీశ్వర్ గారి ఆదేశానుసారం నాంపల్లి హైదరాబాదులో ని కేంద్ర సంఘం కార్యాలయంలో జగిత్యాల జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా శ్రీ మిర్యాల నాగేందర్ రెడ్డి గారిని కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా కోఆప్షన్ ద్వారా ఎన్నుకోవటం జరిగినది. జిల్లా సహ అధ్యక్షులు గా ఉన్న శ్రీ అమరేందర్ రెడ్డి గారిని జిల్లా కార్యదర్శి గా మరియు మెటుపల్లి యూనిట్ అధ్యక్షులు యం.డి.మహమూద్ గారిని జిల్లా సహధ్యక్షులు గా కోఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారు మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటుందని జిల్లాలోని ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షునిగా పనిచేసి తహసీల్దార్ గా పదోన్నతి పొందిన శ్రీ భోగ శశిధర్ గారిని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, ఉమాపతి, రాజేందర్, రాములు, రాజేశం, మమత, శైలజ, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్ స్వామి, కుమారస్వామి, సంపత్, భువనేశ్వర్, ప్రమోద్ కుమార్, వెంకట్ పవన్, సునీత్, హరిప్రసాద్, శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

# టిఎన్జీఓ భవన్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి నివాళులు

*జగిత్యాల అర్బన్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి:*

భారతరాజ్యాంగసృష్టికర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా టిఎన్జీఓల సంఘ భవనం లో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మరియు నాయకులు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యావంతులు, జాతీయ న్యాయవాది, రాజకీయ వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా. బిఆర్. అంబేద్కర్ గారి జీవితం మనందరికీ మార్గదర్శకమని, ఆయన యొక్క ఆశయాలను మనందరం కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని, ఆయన సేవలు స్మరించుకున్నారు. టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర,, రవిందర్, రాజశేఖర్, రాములు, విశ్వనాథం, రాజేశం, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, రాధ, శ్రీకాంత్, లక్ష్మినారాయణ, భేగ్, నజీమొద్దీన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వేణు, ముజాహిద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల లో పరిజ్ఞానం పెంపు

## ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి






*జగిత్యాల బ్యూరో ప్రజా జ్యోతి:*

విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల విషయా పరిజ్ఞానం పెంపొందుతుందని ఎమ్మెల్సీ రగోతంరెడ్డి పేర్కొన్నారు 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన–2024 మరియు 12వ ఇన్స్పైర్ అవార్డు మానాక్ 2023–24 యొక్క సైన్స్ కు సంబంధించిన జగిత్యాల జిల్లా ప్రదర్శన జగిత్యాల పురాతన హై స్కూల్ నందు 6 మరియు 7వ తేదీలలో ఏర్పాటు చేయనైనది. ఇట్టి ప్రదర్శనలో రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన విభాగంలో ఏడు థీమ్స్ (విషయాల) కు సంబంధించిన 214 ప్రదర్శనలు మరియు ఇన్స్పైర్ అవార్డు మానాక్ కు సంబంధించిన 65 ప్రదర్శన లతో మొత్తం 279 ప్రదర్శనలు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తీసుకురావడం జరిగింది. ఈ సైన్స్ ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శ్రీ.కూర రఘోత్తం రెడ్డి మరియు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ శ అడ్వాల జ్యోతి – లక్ష్మణ్ గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. రాము విచ్చేసి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ ఏ ప్రాంతం అయితే శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మీ కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని మీ కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

శ్రీమతి. అడ్వాల జ్యోతి –లక్ష్మణ్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మీలో ఉన్న శాస్త్రీయ, కొత్త ఆలోచనలను ప్రదర్శించే గొప్ప ప్లాట్ ఫార్మ్ ఇదని, ఇట్టి సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, కరోనాకాలం నుండి సెల్ఫోన్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని, సెల్ఫోన్ వినియోగం తగ్గించి వాటి నుండి వచ్చే మంచిని మాత్రమే గ్రహించాలని విద్యార్థులకు సూచించారు. గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కే. రాము గారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్థాయిలో మన జగిత్యాల జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం గురించి జిల్లా సైన్స్ అధికారి శ్రీ. మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని మరిన్ని కొత్త ఆలోచనలతో బాల శాస్త్రవేత్తలు ముందుకు రావాలని కోరినారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు గుట్రాజు పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు పర్యావరణహితాన్ని తెలుపుతూ చేసిన నృత్యం ఆహూతులను ఆకట్టుకుంది. ముఖ్య అతిథులు విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఎస్సీఈఆర్టీ పర్యవేక్షకులు శ్రీ. పి. సురేందర్ గారు, జగిత్యాల మండల విద్యాధికారులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలను సుమారుగా 1325 మంది విద్యార్థులు సందర్శించి ఉన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*జగిత్యాల టౌన్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి;*

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుద్దు అమృతసురేందర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలవగ వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం కృషిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరే విధంగా, పథకాలు ప్రజలకు తెలిపే విధంగా ఒక వారధిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు జగిత్యాల ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు భక్కశెట్టి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన రోజు

**6-12-24**

*జగిత్యాల టౌన్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి:*

ఈ రోజుని చాలా మంది ఆఫ్ డజన్, డజన్, దో డజన్ అని పిల్లలు సంబరమగ జరుపుకున్నారు ఈ లాంటి తేదీ ఛాలా అరుధు గా వస్తు o ది అని ప్రజలు అనుకుంటు న్నారు అలగే 6×2=12 ×2=24 (6-12-24) అని కూడ పిలుస్తూన్నారు.

# దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ**

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

భారతదేశానికి డా.బి.ఆర్.అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణతెలిపారు.శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్దమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరిక రాజేశం అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్ ఎస్ సంతోష్తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.**

సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నాయి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాతరి శ్యామ్ సుందర్ అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన సోదరుడు రవీందర్ రెడ్డి ప్రచారం**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి)

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి రవీందర్ రెడ్డి అందజేశారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రంథాలయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.రానన్నపట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డికి మద్దతు తెలుపాలని కోరారు.ఈసందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు..వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు.చదువుకున్న ప్రతి– ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన లక్ష్యం తో ఆయన ముందుకు వెళ్తున్నారని.ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు..నిరుద్యోగ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



# అంబేద్కర్ ఆశ సాధనకు పోరాటం చేయాలి

**ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్**

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయడమే కాదు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధన కోసం కూడా పోరాటం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాదాన్ని తగలబెట్టారని అందుకు ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని రచించారని అటువంటి రాజ్యాంగానికి, ఈరోజు భారతదేశంలో ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యతిరేకించిన మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు. దానివల్ల భారత దేశంలోని దళితులు గిరిజనులు ఆదివాసుల హక్కులు హరించకపోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని దళితులు గిరిజనుల ఐక్యత కోసం దళిత గిరిజన జర్నలిస్టులు కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కూడా పోరాటం చేయాలని అందుకోసం దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నూరి అంజి పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణను అడ్డుకుంటే మరో ఉద్యమం తథ్యం

★ 30ఏళ్ల కష్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న నేతలు

★ జై మాదిగ నినాదాలతో దద్దరిల్లిన బస్టాండ్



కొడిమ్యాల,డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి ):

ఎస్సి వర్గీకరణను అడ్డుకుంటే మరో ఉద్యమం తథ్యమని మాదిగ జెఏసి ప్రధాన కార్యదర్శి సురుగు శ్రీనివాస్ అన్నాడు.డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురుగు శ్రీనివాస్ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సి వర్గీకరణను అమలు చేస్తామని హామీ ఇచ్చి కమిటీలు,కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని,30 ఏళ్ల కష్టాన్ని మందకృష్ణ మాదిగ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఒక కొలిక్కి తీసుకొచ్చిన ఉద్యమాన్ని కొంత మంది నేతలు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వర్గీకరణకు వ్యతిరేకంగా నాలుగు రాష్ట్రాల నుండి జనాన్ని పిలిపించుకుని హైదరాబాద్ లో భయాందోళనకరమైన వాతావరణాన్ని సృష్టించి మాల, మాదిగలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,వివేక్ కుటుంబం తప్ప ఏ ఒక్క మాల సోదరునికి రాజకీయాల్లో చోటు ఇవ్వలేదని మండిపడ్డారు.పార్టీలకతీతంగా వ్యక్తులను చూసి గెలిపించుకున్నామని,కులం చూస్తే ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవకపోతుండే అని మండిపడ్డారు.మరోసారి ఎస్సి వర్గీకరణకు కు వ్యతిరేకంగా మాట్లాడితే మాధిగలంతా మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ జెఏసి గౌరవ అధ్యక్షులు సురుగు శ్రీను(జగన్),అధ్యక్షుడు పర్లపెల్లి ప్రసాద్,ఉపాధ్యక్షులు దుమాల నర్సయ్య,దొమకొండ నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నెరేళ్ల మహేష్, ప్రభుదాస్,రవి, కొత్తూరి స్వామి,రొడ్డ శరత్,చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,మల్యాల మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అద్యక్షుడు నారాయణ,ప్యాక్స్ ఛైర్మెన్ రాజనర్సింగరావు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక

చొప్పదండి ,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):



జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకుతమ పాఠశాల విద్యార్థి కూన సాత్విక్ ఎంపికైనట్లు వీణాధరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. డిసెంబర్ 3 నుండి 9 వ తేది వరకు అవినీతి నిర్మూలన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం అవినీతి నిర్మూలన– పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాత్విక్ ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.

## బంద్ విజయవంతం చేయండి

చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజాజ్యోతి ):

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై శనివారం నిర్వహించే ఆటోల బంద్ నువిజయవంతం చేయాలని భారత్ మినీ డోర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు యామ తిరుపతిలు పిలుపునిచ్చారు. చొప్పదండిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆటోల బంద్ కు ప్రయాణికులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు గంగరాజు, కోశాధికారి లంక రవి, ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్, తదితరులు ఉన్నారు.

## పిల్లలకు పోషకహారాన్ని అందించాలి



**చొప్పదండి, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):**

పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని, అశ్రద్ధ చేస్తే అనేమియా వ్యాధి బారిన పడతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకెపి సిసి రాజేష్, ఏఎన్ఎం కృపారాణి, అంగన్వాడి టీచర్లు కనక లక్ష్మి, వసంత లక్ష్మి ,అంజలి ,తల్లులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కరం

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు




**సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కారంగా మున్సిపల్ పనిచేస్తుందని చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యపరీక్షలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వివిధ వ్యర్థపదార్థాలను తొలగించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటారని తద్వారా కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగానే మున్సిపల్ కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సింధుజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు శారద, రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## రామడుగులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**చొప్పదండి, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగానిర్వహించారు. మండలం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మాజీ (ఎంపీపీ) మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతిసినియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అజయ్ రెడ్డి,తడగొండహనుమంత,బాలగౌడ్ కర్ణశీను,చంద్రయ్య,రవి,కిషన్ చందర్,దీపక్ ,భరత్ ,సామి ,శివ మధు ,పోచయ్య ,మల్లేశం ,కుమార్ అంజయ్య ,సత్యం, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్,కాంతయ్య,లక్ష్మణ్, శంకరయ్య, లక్ష్మణ్ ,రాజు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా శ్రీ శత చండి యాగం ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి)**





చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వలన నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు .ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందని దానికి కావలసినటువంటిది ధ్యానం, పూజా కైంకరియాలను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత యొక్క పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని, సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు.జగన్మాతగా పేరొందిన చండీమాతను ఆరాధించడం పూర్వజన్మ సుకృతం అని అభివర్ణిస్తూ ప్రతి ఒక్కరూ చండీమాత పూజా కార్యక్రమాలను చాలా విశేషంగా నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీస్సులతో విజయం సాధించాలని చెప్పారు. రెట్టింపైన భక్తి పారవశ్యముతో ఈ సంవత్సరం కూడా ఈ క్రతువును ఈరోజు చాలా వైభవోపేతంగా వేదగోష మధ్య అట్టహాసంగా గురువందనంతో ప్రారంభించి, కలశ స్థాపన చేసి గోమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించి చండీ పారాయణం చేసి ఆ చండీమాత యొక్క కరుణాకటాక్షములు అందరికి సిద్ధించే విధంగా వేడుకలు చాలా గొప్పగా శోభయమానంగా ప్రారంభించడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్కె ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. రేపు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయం కాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించారు వేడుకలలో భాగంగా భక్తులు ఆలపించినటువంటి చండీమాత గేయాలు చాలా ఆలోచింపచేసాయి.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**



బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ .అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దమనీ బీఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేధరబోయిన కుమార్ యాదవ్, దామర శ్రీనివాస్,అసం తిరుపతి, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, దర్ముల రాజా సంపత్, మేడగోని రాజన్న, చెలకల జోవహర్, తుమ్మల అశోక్, విజిపి సదానందం, రొద్ద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**చొప్పదండి, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల,అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, తాసిల్దార్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాల్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి–సాంబయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్స్ కొట్టే అశోక్, చేపూరి హేమ– సత్యనారాయణ, పెరుమండ్ల మానస– గంగయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, కార్యదర్శి అరవింద్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య– వినయ్, మాజీ ఎంపీటీసీలు తోడేటి రత్నం, వడ్లూరి లచ్చయ్య, బత్తుల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, నిజనపురం చందు, మాజీ సర్పంచులు తోడేటి డేవిడ్, మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, గాదం రాజామల్లయ్య, కల్లెపెల్లి కనకయ్య , కడారి రాజలింగం, దినకర్, నర్సింగరావు, కడారి శంకర్, ప్రభాకర్, చంద్రయ్య,వడ్లురి నరేష్,స్వరూప,రజాక్,జహంగీర్, అజయ్,నవీన్,క్రాంతి, శ్రీకాంత్, భీమరాజు, హరీష్, నరేష్,అనిల్, హరీష్, అభిషేక్, రాజశేఖర్, బాబు, సాయి, శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికీ అంబెడ్కర్ స్ఫూర్తి

**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):**

భారతదేశంలో ఉన్న ప్రతి వర్గానికి, ప్రతి పౌరునికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శమని మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల.శ్రీనివాస్ అన్నారు. 68వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి శ్రీపాద భవన్లో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటం.సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని ఆయన అన్నారు. సీనియర్ నాయకులు తీగల సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ మైదం.భారతి వరప్రసాద్, నూనె రాజేశం, దాసరి శివ, రాంనారాయణ, ఆర్టిస్ట్ మోహన్, చిరంజీవి కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట,డిసెంబరు06,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు...ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ సంపత్ సీనియర్ల ఇన్స్పెక్టర్ మునిష్, లైన్ ఇన్స్పెక్టర్లు గుల్లి రవీందర్, లైన్మెన్లు రవీందర్ శ్రీనివాస్, నరేష్, అసిస్టెంట్ లైన్మెన్లు శ్రీనివాస్,గంగాధర్, పరమేష్, రాధాకృష్ణ,రాజన్న, రాజబాబు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి దాతల విరాళం



**కొడిమ్యాల,డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సామ తిరుపతి రెడ్డి 10000,పులి వెంకటేష్ 5000,కుంజర్ల రవీందర్ 5000,చెన్న రాజు 5000 రూపాయలు విరాళం అందించారు.ఈ సందర్భంగా దాతలను ఆలయ పున నిర్మాణ కమిటీ సభ్యులు అభినందించారు.

## హుజురాబాద్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా మహాపరినిర్వాన్ దివాస్



**జమ్మికుంట, డిసెంబరు06,ప్రజాజ్యోతి:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ మహా పరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనటువంటి అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుయు.మహేందర్ మాట్లాడుతూ 77సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఇప్పటికి అసమానతలు ,పేదరికం, నిరుద్యోగం, ఆకలికేకలు, కుల వివక్ష ఉన్నాయన్నారు. పాలకవర్గాలు వారి యొక్క కుల, మత ,ప్రాంత రాజకీయాలను అడ్డుపెట్టుకొని అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు...అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేసినప్పుడు బడుగు, బలహీన , మైనారిటీ మరియు అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుందని, పాలకులు తమ పార్టీల ఎజెండాలను పక్కకు పెట్టి దేశ మరియు పౌర అభివృద్ధికి తొడ్పాడే విదముగా పరిపాలన సాగించాలని, ప్రతి పౌరుడు తన కర్తవ్యాన్ని కచ్చితంగా నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని తెలుపుతూ, డ్డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు ...ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోస్ట్ మాస్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ డివిజన్ సెక్రెటరీ యం శ్రీనివాస్, ప్రెసిడెంట్ తిరుపతి నాయక్, పోస్టల్ స్టాఫ్ సందీప్, శివం సింగ్, హరీష్,స్వామి,సతీష్ ,శివాజీ, రాజేష్ ,రాము,సత్యం తదితరులు పాల్గొన్నారు...

# అడవులకు నిప్పు పెట్టడం వల్ల జీవ మనుగడకు ముప్పు

**– అడవులను కాపాడుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం**

**– మల్లాపూర్ డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ**



**మల్లాపూర్ డిసెంబర్ 06,ప్రజాజ్యోతి:**

అడవులకు నిప్పు తగలడం వల్ల సమస్త జీవకోటి మనుగడకు పెను ముప్పు వాటిల్లుతుందని మల్లాపూర్ డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ పేర్కొన్నారు.ఈ మేరకు మండలంలో వేంపల్లి గ్రామ శివారున లింగలరేవు పుణ్యక్షేత్ర ప్రాంతంలో గ్రామస్తులకు, రైతులకు, పర్యాటకులకు అటవికు నిప్పు, దాని పర్యవసానాలు, నివారణ చర్యలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టడం వల్ల చిన్న చిన్న వృక్షలు,జీవ రాశులకు ప్రాణ నష్టం జరుగుతుందని, చివరకు వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది అని,క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గుతుందని,తద్వారా వర్షపాతం తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రొడ్డ రాజు,బీట్ అధికారి ఎం.డి. ఇల్యాస్,గ్రామ అటవీ వాచర్ రాజం తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు నష్టం చేస్తే సీఎం ను కూడా కమిషన్ ముందు నిలబెడతాం

**నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి**





**గోదావరిఖని, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి )**

దళితులకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా వదిలిపెట్టేది లేదని,ఎస్సీ కమిషన్ నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్ ముందు నిలబెడతామని హెచ్చరించారు.దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలు,పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఆఫీస్ ఎదుటగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్,రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడారు.దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రిపడక లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల పై నివేదికలు తయారు చేస్తున్నామని,దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు,వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ప్రభుత్వపరంగా వాటిని దళితవర్గాలకు ఇప్పించేందుకు కృషిచేస్తామన్నారు.ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు.తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు దళితవర్గాలకు అండగా ఉండాలన్నారు.ప్రధానమంత్రి మోడీ దళిత వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు.అంబేద్కర్ చేసిన సేవలను నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుకోరుకంటి చందర్ మాట్లాడతూ విషయములో అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెల్లడించారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్ష?ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్,రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు,వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్,బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్,కందుల సంధ్యారాణి,పోచం,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వద్దేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్,మాలెం మధు,ఏఐటీయూసీ నాయకులు రాజయ్య,కరీం,శనిగారపు చంద్రశేఖర్,మద్దెల దినేష్, ఎంఎ గౌస్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య,నరెడ్డి స్వరాజ్యం,కార్పొరేటర్లు ముస్తఫా కుమ్మరి శ్రీనివాస్,గాదం విజయనంద్,కృష్ణవేణి,రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్లు,గద్దల శశిభూషణ్,ఆకునూరి బాల అంకుష్,పోగుల రంగయ్య,ఎండి నవాబ్ పాల్గొన్నారు.

# సంఘానికి విరుద్ధంగా పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**– నూతన ప్రధాన కార్యదర్శిగా ఎట్టెం మల్లేష్ యాదవ్**

**మల్లాపూర్ డిసెంబర్ 06,ప్రజాజ్యోతి:**

అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర,జిల్లా బాడీ ఆదేశాల మేరకు మల్లాపూర్ మండలంలో సమావేశం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాలమూరు మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన కార్యదర్శి బైరి రాకేష్ ఇతర సంస్థలకు సహకరించినందున మహాసభ మండల ప్రధాన కార్యదర్శి పదవిని తొలగించి వారు వసూలు చేస్తున్న 200 సభ్యత్వ రుసుము, ఆ సంఘంతో అఖిలభారత యాదవ మహాసభ కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. అఖిలభారత యాదవ మహాసభ మండల నూతన ప్రధాన కార్యదర్శిగా ఎట్టెం మల్లేష్ యాదవ్ (రాఘవపేట్ ) ఉపాధ్యక్షులుగా పంచతి చిన్న మల్లయ్య( సాతారం), అరికెల గంగారెడ్డి యాదవ్ (వేంపల్లి) నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్,మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఉపాధ్యక్షులు సతీష్,శ్రీను గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజా గంగారాం, అన్ని గ్రామాల యాదవ సంఘాల సమక్షంలో నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్ మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల కోసం పదవుల కోసం కొత్త సంఘాలు ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని,యాదవ సంఘాలు వారి దగ్గర సభ్యత్వం తీసుకొని మోసపోవద్దు అఖిల భారత యాదవ మహాసభ జాతీయంగా 100 సంవత్సరాలుగా ఏనాడు డబ్బులు వసూలు చేయలేదు అన్నారు. మండల అధ్యక్షులు సంఘ గంగారాజం యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత మహాసభకు వ్యతిరేకంగా పనులు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తొందర్లోనే గ్రామ కమిటీలు మండల యువజన కమిటీ వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులు,అశోక్, మహేందర్, సందీప్,నరసయ్య , గంగ మల్లయ్య,హరీష్,శ్రీను, నాగరాజ్ , రాజేందర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ 420 పార్టీ గా మారింది...

**ప్రజా పాలన అంటే 6గ్యారెంటీలు, హామీలు అమలు చేయకపోవడమేనా..?**

**కాంగ్రెస్ ఏడాదిపాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది..**

**ప్రజా వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ విజయోత్సవాల పేరిట డ్రామాలు చేస్తుంది..**

**చొప్పదండి పోరుబాట సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**



*చొప్పదండి, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):*

రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చిందని, ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమై కాంగ్రెస్ "420" పార్టీగా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చొప్పదండి పట్టణంలో భారీ వాహన ర్యాలీ, సభ జరిగింది. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగాహాజరైన జిల్లాఅధ్యక్షుడుగంగాడి కృష్ణారెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు, హామీలు ,6గ్యారంటీలు అమలు చేయకపోవడమేనా అని ప్రశ్నించారు. ఏడాదిలో కాంగ్రెస్ ఏం సాధించిందేమిలేదని, అయినా డొల్ల ప్రచారంచేసుకుంటుందని ,విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ విజయోత్సవ సంబరాలు ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ.2500ఇచ్చినందుకా..? నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుకా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?రైతులందరికీ రుణమాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..? ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలే...ఇవన్నీనెరవేర్చామని సంబరాలు చేసుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడంసిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చినహామీలిచ్చారని,వాటినినెరవేర్చలేకనేడుకాంగ్రెస్‌కుంటిసాకులుచెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా,మళ్లీ తామేదో చేసినట్లుసంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500ఇస్తామనిచెప్పినేడుఆవిషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగులపింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి..కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయవంచనపాలన,మోసంపైప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెర్క శ్రావణ్ కుమార్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తాళ్లపల్లి శ్రీనివాస్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్ బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం కోశాధికారి వైద్య రామానుజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డికృష్ణారెడ్డి దళితమోర్చాజిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, సుదర్శన్ రెడ్డి రవీందర్ రెడ్డి కోల అశోక్, చిల్ల శ్రావణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





*చిగురుమామిడి డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు, ముదిమాణిక్యం మాజీఉపసర్పంచ్ బోయిని శ్రీనివాస్ లావణ్య,బిఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని రమేష్,కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల మాజీఅధ్యక్షుడు దొబ్బల బిక్షపతిలు తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహామేధావి ప్రపంచజ్ఞాని న్యాయకోవిదుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎన్నోకష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు.ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని కృష్ణ, కట్ల సుధాకర్, కోరేపు సదానందం,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల కుమార్, బోయిని బాలయ్య,కట్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*జమ్మికుంట, డిసెంబర్06,ప్రజాజ్యోతి:*

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు..తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ పౌరులందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్ధించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి వంశీ, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, దళిత నాయకులు పర్లపెల్లి నాగరాజు, మైనారిటీ నాయకులు మొహమ్మద్ సజ్జు, పాతకాల సంపత్ మండల నాయకులు కవంపల్లి నవీన్, పాతకల ప్రవీణ్, రాచపల్లి శ్రీనివాస్, శనిగరపు మహేష్, రాచపల్లి కళ్యాణ్, చంద్రగిరి రజినీకాంత్, చెరుకు వసంత్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి



*కరీంనగర్ టౌన్, డిసెంబర్ 06,ప్రజాజ్యోతి*

భారత స్వతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం మల్ల యోధుల సేవ సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గోదాంగడ్డ, సప్తగిరి కాలనీ,శ్రీనగర్ కాలనీలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మల్ల యోధుల సేవ సంఘం అధ్యక్షులు సంద రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కాడే మధుసూదన్,సభ్యులు మరెల్లి రమేష్,శంభోజీ హన్మాంతరాజు, తుమ్మ శంకర్,ఇరుకుల అరుణ్ కుమార్,సంద కొండయ్య, గంట చంద్రమౌళి, గొల్లపల్లి కొమురయ్య,కొరివి తిరుపతి, దాసరి రాజేష్, నల్లాలపోచయ్య,భూడిదరవికిరణ్,ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా కేంద్రంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్




*కరీంనగర్ క్రైం,డిసెంబర్ 06,ప్రజాజ్యోతి,*

కరీంనగర్ కమీషనరేట్ టౌన్ డివిజన్ లో టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఏసీపీ గోపతి నరేందర్ మాట్లాడుతూ ఈ డ్రైవ్ లో భాగంగా రాత్రి సమయాల్లో రోడ్లు,జంక్షన్ ల వద్ద నిద్రిస్తున్న నిరాశ్రయులని గుర్తించి అనుమానాస్పదంగా తిరిగే వారిని పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేశామన్నారు. వారిని మున్సిపాలిటీ పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో సుమారు 40 మందిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు.ఈ డ్రైవ్ లో కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలలో ఉపాధ్యాయుల బదిలీలపై సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు

*కోరుట్ల డిసెంబర్ 06 ప్రజాజ్యోతి*



హైదరాబాదులోని బార్కస్ మైనార్టీ బాలుర కళాశాలలో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లపై కోరుట్ల పట్టణానికి చెందిన పాత్రికేయుడు అబ్దుల్ ముసవ్విర్ సుప్రీం కోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ముసవ్విర్ మాట్లడుతూ గత పది సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన మంచి ఉపాధ్యాయులతో బార్కస్ మైనార్టీ బాలుర పాఠశాలలో ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఇసి విద్యార్థులకు నీట్, ఎంసెట్, క్లాట్, చార్టెడ్ అకౌంట్ విద్య కొరకు మంచి శిక్షణతో పాటు విద్యను బోధిస్తున్నారని, కానీ గత కొన్ని రోజుల క్రితం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ జరుగడంతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులకు నీట్, క్లాట్ బోధించే ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించుతూ ఈ పాఠశాలలో బదిలీ చేయడం జరిగిందని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందిన విద్యార్థుల సంరక్షకులు ఢిల్లీలోని సుప్రీం కోర్టులో ఆగస్టు నెలలో గ్రీవెన్స్ దాఖలు చేయగా, కోర్టు అంగీకరించినట్లు తెలిపారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించిన యువత



**రాయికల్, నవంబర్ 6, ప్రజాజ్యోతి**

ఈ రోజు భూపతిపూర్ గ్రామం లో అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా.. వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు యువజన సంఘాల అధ్యక్షులు మండల ప్రవీణ్ ప్రవీణ్ మాట్లాడుతూ...నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ వాస్తవంగా భారతదేశం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొంది కీర్తి ప్రతిష్టలు నిర్వహింప చేయబడుతున్నాం అంటే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి మార్గదర్శం.భారతదేశం మన దాయ దేశాలతో పోల్చి చూస్తే ఈనాటికి కూడా ఒక ప్రజాస్వామ్యుత దేశంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ దేశం పుర అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ల కలుగుతుందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కలిగింది అంటే అంబేద్కర్ గారి చొరవ కేవలం కేంద్ర ప్రభుత్వాల పరిధిలో నిర్ణయం తీసుకోబడే విధంగా నూతన రాష్ట్రాల ఏర్పాటు కానీ సరిహద్దు మార్పు గాని జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేర్చడం రాష్ట్ర ఏర్పాటు కల సహకారం కాగలిగింది. అని అన్నారు..... ఇట్టి కార్యక్రమం లో దిలీప్ కుమార్ , రౌట్ల కిష్టయ్య , లక్ష్మణ్ , మురళి , తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్. రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్.. PACS చెర్మన్ ముత్యం రెడ్డి , తిరుపతి రెడ్డి , సంతోష్, రాజారెడ్డి వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా - మహమ్మద్ రిజ్వాన్ పాషా

**కోరుట్ల డిసెంబర్ 06 ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా కోరుట్ల పట్టణానికి చెందిన రిజ్వాన్ పాషా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రిజ్వాన్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో పోటీలో ఉంచిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఓటు వేసి గెలిపించిన కోరుట్ల మండలంలోని యువతకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కోరుట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా ఆంజనేయుని విగ్రహ ప్రతిష్ట



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి;**

జగిత్యాల్ పట్టణంలోని ఉప్పరిపేట్ లో నూతనంగా నిర్మించిన శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం సభ్యులు,దూరిశెట్టి మమత,గదాసు రాజేందర్, నక్క జీవ, మామిడాల కవిత, కడార్ల లావణ్య మరియు వార్డు ప్రజలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు నగదు ప్రోత్సాహకం

### గ్రామంలో నూతన పథకం కు శ్రీకారం

### ఒక్కొరికి 2016 నగదు, 25లలో బియ్యం

### అందించిన మాజీ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్



**జమ్మికుంట, డిసెంబర్06, ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ మండలంలోని శాలపల్లి – ఇందిరానగర్ మాజీ గ్రామ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ శుక్రవారం నూతన పథకంకు శ్రీకారం చుట్టారు..ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం లో రోజు వారి కూలీలు 100 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు ఒక్కొక్కరికి 2016 చెక్కులు 25 కిలో సన్న బియ్యాన్ని పంపిణీ చేసి న్నట్లు తెలిపారు...సంవత్సరంలో ఉపాధి హామీ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు రోజు వారి పనిలో 100 రోజులు తప్పనిసరిగా పనిచేయాలని ఎవరైతే వంద రోజులు పని పూర్తి చేసుకుంటారో వారందరికీ 2016 చెక్కులు 25 కిలో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తానని తెలిపారు..గతంలో విద్యార్థుల కోసం కొత్త స్కూల్ బస్ కొనుగోలు చేసి శాలపల్లి– ఇందిరానగర్ కి చెందిన విద్యార్థులను చెల్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రతిరోజు విద్యార్థులను తీసుకెళ్లి పాఠశాల తరగతులు పూర్తికాగానే మళ్లీ వారి ఇంటి వద్ద క్షేమంగా దింపుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకి సేవాలందిస్తున్నారు..గ్రామంలో గ్రామ ప్రజల కోసం అంబులెన్స్ సర్వీస్ ని కూడా ఉచితంగా అందించారు.. నిరుపేద కుటుంబాలలో ఎవరైనా చనిపోతే దహన సంస్కరణ కోసం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తూ గ్రామ ప్రజలకు అండగా చేయూతనిస్తున్న మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ లకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

# అయిలాపూర్ లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

### – ముఖ్య అతిథిగా హాజరైన కో ఆర్డినేటర్ బాస వేణుగోపాల్

**కోరుట్ల డిసెంబర్ 06 ప్రజాజ్యోతి**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజా పాలన విజయోత్సవాలను అయిలాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణు గోపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, గృహలక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని, పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, 25లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. సన్న వడ్లకు రూపాయలు 500 బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని,గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం కింద అందిస్తున్నారని, బిఆర్ఎస్ ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదని అన్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఐలాపూర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి, పల్లపు రాజు, జక్కుల రాజం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, ఎక్స్ జెడ్పిటిసి తోటగంగాధర్, మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, మరి పెల్లి జనార్ధన్, ఆర్మూర్ గంగాధర్, చిట్టిబాబు, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, నాగునూరి గంగాధర్, ఆవు నూరి కాశిరెడ్డి, కుర్మ తిరుపతి, గడ్డం హన్మక్క, ఎనుగందుల పద్మ, రసూల్, మహేష్, తొట్ల మహేష్, పల్లపు అశోక్, అదీబ్, పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగిసారం శివప్రసాద్, చిరాగ్, రాజశేఖర్, చంద్రమౌళి, గంగాధర్, బక్కన్న, సాగర్ పాల్గొన్నారు.

# కోరుట్లలో అంగరంగ వైభవంగా ఆరట్టు ఉత్సవం

**కోరుట్ల డిసెంబర్ 06 ప్రజాజ్యోతి**







కేరళ సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా నిర్వహిస్తున్న అరట్టు మహోత్సవం కోరుట్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో ఉన్న కోనేరులో అయ్యప్ప ఉత్సవ మూర్తికి పాలెపు రాంశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు మంగళ స్నానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి రథోత్సవం శోభయాత్ర ద్వారా దీక్షాపరుల పేట తుళ్ళి ఆటలతో, భజనలతో పట్టణ పురవీధుల నుండి అయ్యప్ప దేవాలయం వరకు నిర్వహించారు. అన్నప్రసాద దాతగా యాదగిరి వరప్రసాద్ రావు – ఉమారాణి దంపతులు వ్యవహరించారు..ఆల య అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్, గడ్డం మధు, ముక్కెర చంద్రశేఖర్, బెజ్జరపు రాజు గాజంగి లక్ష్మీపతి మరియు గెల్లె గంగాధర్, అల్వాల శ్రీనివాస్, నేతి శ్రీకాంత్, వాన్కార్ రాజు, అయ్యప్ప దీక్షా పరులు పాల్గొన్నారు.